## ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

*పత్రికా ప్రకటన-2* *తేది : 11.10.2014*

వెట్టి చాకిరి నుంచి బాలలను విముక్తి చేయడానికి కృషి చేస్తున్న భారతీయుడు కైలాష్ సత్యార్థి ప్రతిష్టాత్మకమైన నోబుల్ శాంతి బహుమతికి ఎంపిక కావడం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. బచ్ పన్ బచావో ఆందోళన్ అనే సంస్థను స్థాపించి దాదాపు మూడు దశాబ్దాలుగా పిల్లల హక్కుల కోసం పాటు పడుతున్న గొప్ప స్వచ్ఛంద కార్యకర్త కైలాష్ అని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికి దాదాపు 80 వేల మంది పిల్లలను నిర్భంద శ్రమ నుంచి విముక్తి చేశారని ప్రశంసించారు. మదర్ థెరిస్సా తర్వాత నోబుల్ శాంతి బహుమతి అందుకున్న రెండో భారతీయుడిగా కైలాష్ నిలుస్తారని, ఆమె బాటలోనే ముందుకు సాగుతున్నారని చెప్పారు. ఒడిదుడుకులు ఎదురైనా ఆత్మస్థైర్యంతో లక్ష్యం కోసం పోరాడితే తప్పక విజయం సాధిస్తారనడానికి కైలాష్ జీవితం ఓ ఉదాహరణ అని సిఎం పేర్కొన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎమ్